జగనన్నే మా భవిష్యత్తు

## కార్యక్రమంపై సమీక్షా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**గోరంట్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

గోరంట్ల మండల సచివాలయం కన్వీనర్లు మరియు గృహసారథులతో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై సమీక్షా సమావేశాన్ని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలను అందరిని సమన్వయం చేసి ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరిని కలిసి గత ప్రభుత్వంలో జరిగిన లోపాలు, ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పథకాలు అందిస్తున్న విధానం గురించి వివరిస్తూ భవిష్యత్తు తరాలకు జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం అవసరాన్ని గుర్తుచేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సచివాలయం కన్వీనర్లకు, గృహసారథులకు మరియు పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీలమూర్తి, జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, ఉపసర ్పంచు రాజారెడ్డి, సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, షేక్ కార్పోరేషన్ డైరెక్టర్ ఫక్రుద్ధిన్, జెడ్‌పి కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, మండల కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్‌జబ్బార్, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ నూర్‌మహమ్మద్, ఎంపిపి నాగభూషణ్‌రెడ్డి, సర్పంచులు అశ్వర్థరెడ్డి, నర్సిరెడ్డి, ఆంజనేయులు, ప్రభాకర్‌రావు, వీరనారాయణరెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, విజయసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తి దాయకం..!



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**మడకశిరటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, దళిత సమాజాభివృద్ధి కోసం వారు చేసిన సేవలు గొప్పవని రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కొనియాడారు. బుధవారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్‌రామ్ 116 జయంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను మాజీ ఎమ్మెల్సీ, తేదేపా నాయకులు స్మరి ంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మనోహర్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, కార్యదర్శి పుల్లయ్య చౌదరి, కౌన్సిలర్ ఉమా శంకర్, కళ్లుమరి సర్పంచు గంగమ్మ నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, తాలూకా ఎస్ఎస్ఎల్ నాయకుడు జైకుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**అగళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను అగళి తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి తహశీల్దారు జీలాని, సుబ్బారావు, ఆర్ఐ గుర్రన్న, విఆర్ఓలు సర్వేయర్లు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో జగ్జీవన్‌రామ్ పోరాడారని, అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటాలు జరిపి 40ఏళ్ల పాటు పార్లమెంట్‌లో మంత్రిగా ఉండి, వివిధ హోదాల్లో పని చేశారని వారి సేవలను కొనియాడారు. జగ్జీవన్‌రామ్ జీవితం పలువురికి ఆదర్శ ప్రాయం అన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

- ఎమ్మెల్యే వెంకటరమణప్ప



కాంగ్రెస్ పార్టీలో చేరిన జెడిఎస్ నాయకులు

**పావగడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పావగడ తాలూకా అభివృద్ధి చెందిందని స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణప్ప పేర్కొన్నారు. బుధవారం లాయర్ భగవంతప్ప శ్రీనిధి కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తాగునీరు కోసం 2300 కోట్లు రూపాయల మంజూరు చేసిందన్నారు. పావగడ తాలూకాలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద సోలార్ విద్యుత్ పార్క్‌ను నిర్మించిందన్నారు. నాగలమడక డ్యాం నుంచి పావగడ పట్టణంలోని అగసర కుంటకు నీటిని వదిలి పట్టణంలో నీటి సమస్య లేకుండా చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హెచ్.వి.వెంకటేష్ మాట్లాడుతూ.. ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఇంటి పెద్దకి 2వేలరూపాయలు, ప్రతి ఒక్కరికీ 10కెజిల బియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 3వేల రూపాయల వరకు నిరుద్యోగ భృతి కల్పిస్తుందని తెలిపారు.

**జెడిఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక :**

జెడిఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లాయర్ భగవంతప్ప ఆధ్వర్యంలో సుమారు వంద మందికిపైగా జెడిఎస్ పార్టీ నుంచి స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణప్ప సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లాయర్ భగవంతప్ప మాట్లాడుతూ.. జెడిఎస్ పార్టీలో నిజమైన కార్యకర్తలకు గుర్తింపు లేదన్నారు. వచ్చే ఎ న్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హెచ్.వెంకటేష్ విజయం కోసం చేషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధేష్‌బాబు, శంకర్‌రెడ్డి, విశ్వనాథ్, హనుమంతప్ప, మాజీ మున్సిపల్ అధ్యక్షులు వేలురాజు, కోళ్ల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో చోరీలు

**గుత్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయం ఎదుట వున్న దుకాణాల్లో చోరీ జరిగింది. మంగళవారం అర్ధరాత్రి దుకాణాల పైకప్పు తొలగించి అగంతకులు ఐదు దుకాణాల్లో చోరీలకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా 25 వేల రూపాయల నగదు, వివిధ వస్తువులు చోరీకి గురయ్యాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాబు జగన్‌జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

**రొద్దం, ఏప్రిల్5 ప్రభాతవార్త**



జగన్‌జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సమతావాది సంఘ సంస్కర్త దళితోద్ధారకులు, దార్శనికులు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకుని రొద్దం మండల కేంద్రంలో ఎంఆర్‌సీఎస్ దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ జగ్జీవన్‌రామ్ చిత్రపటాన్ని ఉంచి పూల మాలలు వేసి ఘన నివాళుర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడారు. 27 ఏళ్ల చిన్న వయస్సులోనే పార్లమెంట్ సభ్యునిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి 50 ఏళ్లుగా పార్లమెంటు సభ్యునిగా ప్రపంచ రికార్డు సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రొద్దం నరసింహులు, ఈ. చిన్నప్పయ్య, ఉగ్గిరప్ప, చంద్రశేఖర్‌నాయుడు, గోవిందరాజులు, టైలర్ శంకర్, ముత్యాలు నాగ నారాయణ, కదిరప్పలు పాల్గొన్నారు.

## దేవతా ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

**అమరాపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్సీకి సన్మాన దృశ్యం

మండల పరిధిలోని హలుకూరు గ్రామం నందు జరిగిన శ్రీ దొడగట్టమ్మ, కరియమ్మ దేవత మూర్తుల ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరైయ్యారు. ఈ సందర్భంగా హలుకూరు గ్రామం మాజీ డీలర్ శ్రీనివాస్ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నాగరాజు మాజీ ఎంపిటిసి శివకుమార్ టైల్స్ నాగభూణం ఇంటిలో జరిగిన దేవత ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి గణేష్ మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జయరామ్మ, సీనియర్ నాయకులు గొల్లమారెన్నపల్లి రామచంద్ర, నాగోనపల్లి మంజునాథ్, క్లస్టర్ ఇంచార్జ్లు కృష్ణమూర్తి, రవి, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, బిసి సాధికారత సభ్యుడు మంజునాథ్, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి హిందూపురం నవిన్‌కుమార్, తెలుగు యువత ఉపాధ్యక్షులు రఘు, ఈరన్న, రిటైర్డ్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి మల్లికార్జున, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివరాజ్‌యాదవ్, దాదాపీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పుల్లికుంట గ్రామంలో టిడిపి నాయకులు రాజప్ప కుటుంబంలో జరిగిన చౌడేశ్వరీ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్సీ పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు జరిపిన బిజేపి నాయకులు

**మడకశిర ఏప్రిల్ 05 ప్రభాతవార్త**



ప్రత్యేక అలంకరణలో కొల్హాపురి అమ్మవారు

నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో బిజెపి నాయకులు బుధవారం ప్రత్యేకపూజలు జరిపించారు. రోళ్ల మండలంలోని రత్నగిరి గ్రామంలోని కొల్హాపురి మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు జరిపించారు. అలాగే అమరాపురం మండలంలోని హల్కూరు గ్రామంలోని దొడగట్ట అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరామిరెడ్డి, హిందూపురం పట్టణ కార్యదర్శి మంజునాథ్‌రెడ్డి, రత్నగిరి పరమేష్ లను ఆలయకమిటీ వారు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందిచ్చారు.



బిజెపి నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

## దేవతా ఉత్సవాల్లో పాల్గొన్న వైకాపా నాయకులు

**అమరాపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



వైకాపా నాయకుల దృశ్యం

మండల పరిధిలో జరిగిన శ్రీదొడగట్టమ్మ, కరియ్మ ఉత్సవాల్లో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ వీరకేతరాయప్ప, ఎంపిటిసి నారాయణ, సీనియర్ ఉప్పార్లపల్లి శివన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హలుకూరు గ్రామానికి చెందిన నాయకుడు సురేష్ ఇంటిలో నిర్వహించిన శ్రీ కరియమ్మ దేవతా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వోనపల్లి శివనాయక్, ఉదగురు నాగరాజు తదితరులు దేవతా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## తేదేపా కార్యకర్తలను పరామర్శించిన గుండుమల



పోలీస్‌స్టేషన్‌లో తేదేపా కార్యకర్తలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిరటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

పరిగి మండలంలో జెపి కాంట్రాక్టర్ అక్రమంగా ఇసుక తరలిస్తారన్న విషయం తెలుసుకున్న పరిగి తేదేపా నాయకులు, కార్యకర్తలు ఇసుక రీచ్ వద్దకు వెళ్లి నిరసన తెలపగా స్థానిక పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని మడకశిర స్థానిక పోలీస్‌స్టేషన్‌కు పరిగి నుంచి తరలించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్థానిక సిఐ సురేష్‌బాబుతో, పై అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి వెంటనే విడుదల చేయాలని కోరారు. అదే విధంగా మడకశిర పోలీస్‌స్టేషన్‌లో ఉండే పరిగి మండల రైతులను, తేదేపా నాయకులను, కార్యకర్తలను మహిళలను పరామర్శించారు. ఈయన వెంట తేదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మండల కన్వీనర్లు కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా బూతప్ప సేవ

**అమరాపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హాలుకూరు గ్రామంలో జరిగిన శ్రీ దొడగట్టమ్మ, కరియమ్మ దేవతల ఉత్సవాల్లో భాగంగా బుధవారం బూతప్ప సేవలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహంచారు. ఆలయ కమిటి అధ్యక్షులు పూజారి గురుదేతప్ప, ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు, కార్యదర్శి పేలు బండ రామన్న సమక్షంలో బూతప్ప సేవలు నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. అదే విధంగా హాలుకూరు ఉదుగురు , కాచికుంట చిట్నడుకు గ్రామాల నుంచి ప్రజలు , భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని పుల్లికుంట గ్రామంలో జరిగిన శ్రీ చౌడేశ్వరీ అమ్మోరు ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూలు,పండ్లు సమర్పించి దూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.

## పూజల్లో పాల్గొన్న ఎంఎల్‌సి ఇక్బాల్



మారెమ్మ ఆలయంలో ఎంఎల్‌సి ఇక్బాల్

**హిందూపురం టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపాలిటీ 1వవార్డు కొల్లకుంటలోని శ్రీమారెమ్మ అమ్మవారి ఆలయంలో ఎంఎల్‌సి షేక్‌మహమ్మద్‌ఇక్బాల్ పూజల్లో పాల్గొన్నారు. బుధవారం గ్రామంలోని జాతర సందర్భంగా జ్యోతుల ఉత్సవం, ప్రత్యేక పూజా కార ్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీరశైవసంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం



వీరశైవసంఘం నూతన కమిటీ

**హిందూపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

వీరశైవసంఘం నూతన కమిటీ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షునిగా వీరభద్రప్ప, కార్యదర్శిగా ఉమేష్, ట్రెజరర్‌గా సంపత్, ఉపాధ్య క్షులుగా చెన్నబసప్ప, లావణ్య, జాయింట్ సెక్రటరీలుగా శివప్రకాష్, రమేష్, వీరశైవసంఘం ముఖ్యసలహాదారునిగా కొండూరు మల్లికార్జున ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వీరభద్రప్పతో పాటు కమిటీ సభ్యులకు కొండూరు మల్లికార్జున శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వీరశైవసంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## ఘనంగా శ్రీసుబ్రమణ్యస్వామి రథోత్సవం

-రథోత్సవంలో ఆకట్టుకున్న విన్యాసాలు



రథోత్సవంలో విన్యాసాల దృశ్యాలు

**హిందూపురం టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

శ్రీసుబ్రమణ్యస్వామి రథోత్సవం బుధవారం హిందూపురం పట్టణంలో ఘనంగా జరిగింది. రథోత్సవం పురస్కరించుకుని మంగళవారం స్వామివారి కళ్యాణం అనంతరం బుధవారం రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరానగర్‌లోని తమిళభక్తులు అబ్బురపరిచే విన్యాసాలతో భక్తిని చాటుకున్నారు. ఇనుపకొండీలు శరీరానికి తగిలించుకుని రథాన్ని లాగడం, నోటికి ఇరువైపులా ఇనుక కడ్డీలు గుచ్చుకుని కడ్డీలతో శరీరాన్ని క్రేన్లకు తగిలించి వ్రేలాడుతూ విన్యాసాలు చేశారు. ఇందిరానగర్‌లో తమిళులు నిర్వహించే రథోత్సవ కార్యక్రమం ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## 9న ధర్మవరంలో ఉచిత కంటివైద్య శిబిరం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

**ధర్మవరం టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

ఈ నెల 9న ధర్మవరంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ పాలకవర్గం ప్రకటించింది. స్థానిక రోటరీ క్లబ్, ఇన్నర్‌వీల్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని స్థానిక కోట మున్సిపల్ స్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బెంగళూరుకు చెందిన కంటి వైద్యనిపుణులు కంటిపరీక్షలు నిర్వహించి ఆపరేషన్‌కు అర్హులైన వారిని ఎంపిక చేస్తారని తెలిపారు. ఎంపికైన వారిని బెంగళూరుకు తీసుకుపోయి ఉచితంగా ఆపరేషన్లను చేస్తారని తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటలకు శిబిరానికి హాజరుకావాలని వారు కోరారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ మేరకు సాంస్కృతిక మండలిలో కరపత్రాన్ని ఆవిష్కరించిన సందర్భంగా పలువురు పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షుడు కృష్ణ మూర్తి, కార్యదర్శి రామకృష్ణ, జయసింహ, నాగభూషణ, నరేంద్రరెడ్డి, రత్నశేఖరరెడ్డి, సోలిగాళ్ళ వెంకటేసులు, ప్రసన్నకుమార్, శివయ్య,రమేష్‌బాబు, సుదర్శనగుప్త, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న శెట్టూరు ఎంఈఓ

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



గొడుగులను అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలో తమ పొట్టకూటి కోసం ఎండా వాన అనే తేడా లేకుండా ఫుట్ పాత్ మీద జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులకు శెట్టూరు మండల కేంద్రంలో విదా ్యధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్‌బాబు జగ్జీవన్‌రామ్ జయంతి రోజున తన వంతు సాయంగా గొడుగులను అందజేసి మానవత్వం చాటుకున్నారు. మండుటెండలో రోజు వ్యాపారం చేసుకునే తమకు గొడుగులను అందజేసినందుకుగాను చిరు వ్యాపారులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంగమేశ్వరస్వామి దర్శనార్థం తరలి రండి

**బొమ్మనహాళ్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని సింగేపల్లి గ్రామ సమీపంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన మూడు నదుల కలయిక త్రి సంఘమేశ్వర రథోత్సవం శుక్రవారం నిర్వహించబడునని ఆలయ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలి వచ్చి స్వామిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ పెద్దలు గ్రామ సర్పంచు, శ్రీ శివసాయి బాబా విజ్ఞప్తి చేశారు. 6వ తేది పుణ్యమి సందర్భంగా గురువారం స్వామివారికి రుద్రాభిషేకం, కళ్యాణోత్సవం నిర్వహించబడునని శుక్రవారం తెల్లవారు జామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం 5 గంటలకు రథోత్సవం నిర్వహించబడునన్నారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ పెద్దలు తెలిపారు. భక్తులు భారీగా తరలి వచ్చి స్వామి కృపకు పాత్రులు కావాలని గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేశారు.

గజ మాల తెగిపడటంతో

## నారా లోకేష్‌కు తృటిలో తప్పిన ప్రమాదం!

-మాల ఒకవైపున పడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్న వైనం



కూడేరులో గజమాల తెగి నారా లోకేష్‌పై పడిన దృశ్యం

**ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదరి ్శ నారా లోకేష్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. యువగళం పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర 61వ రోజు అనంతపురం జిల్లాలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. పాదయాత్ర కూడేరు మండల కేంద్రానికి చేరుకోగా ఆయనకు క్రేన్ సాయంతో గజమాల వేయడానికి పార్టీ శ్రేణులు యత్నించిన సమయంలో క్రేన్ నుండి మాల తెగిపోయింది. మాల ఒకవైపు తెగి నారా లోకేష్ భుజ ం మీదుగా పక్కకు పడగా ఆయనకు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**గుత్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పిస్తున్న దృశ్యం

పట్టణంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 115వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర పెన్షనర్ల కార్యల యంలో జరిగిన కార్య క్రమంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన ఉద్యమ స్ఫూర్తిని వక్తలు కొనియాడారు. అదేవిధంగా గాంధీచౌక్ వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి వివిధ శాఖలకు మంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు అబూబకర్, స్వర్ణాంభ, కుళ్లాయి బాబు, వెంకటేష్, రామ్మోహన్, షెక్షావలి, సుబ్బమ్మ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజన ప్రసాద్, కార్యదర్శి వీరన్న, మల్లికార్జున, శ్రీధర్‌గౌడ్, గోవిందు పాల్గొన్నారు.

## స్పెషల్‌జైలులో ఉచిత వైద్యశిబిరం

**గుత్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



వైద్యశిబిరాన్ని ఎడిజె ప్రారంభిస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రత్యేక సబ్‌జైలులో బుధవారం కిమ్స్ సవేరా యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని స్థానిక అదనపు జిల్లా జడ్జి కబర్ది ప్రారంభిస్తూ ఖైదీలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడానికి ఆసుపత్రి యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడు, విఆర్ఒలు, తదితరులు, పాల్గొన్నారు.

## 89 క్వింటాళ్ల ప్రజాపంపిణీ బియ్యం సీజ్

**గుత్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



బియ్యాన్ని సీజ్ చేసిన దృశ్యం

జిల్లా విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌చార్జ్ ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు డిఎస్‌పి వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అధికార బృందం గుత్తి శివారులో విస్తృతంగా దాడులు నిర్వహించి 89 క్వింటాళ్ల ప్రజాపంపిణీ బియ్యాన్ని సీజ్ చేశారు. సిఐ రామారావు, సిఎస్‌డిటి కంబక్క, తదితర అధి కారులతో కూడిన బృందం గుంతకల్లు రోడ్డులోని ఓ పొలంలో దాచి వుంచిన బియ్యాన్ని సీజ్ చేశారు. ఈ సంఘటనలో రాకేష్‌తో పాటు సురేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. సీజ్ చేసిన బియ్యాన్ని రెవెన్యూశాఖకు అప్పగించారు. కాగా వీరు ప్రజలతో బియ్యాన్ని సేకరించి కర్నాటక రాష్ట్రం బంగారుపేటకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని అధికారులు పేర్కొన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జనసైనికునికి జనసేనపార్టీ ఆర్థికసాయం

**విడపనకల్లు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



నవీన్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్న జనసేన పార్టీ విడపన కల్లు మండల ఉపాధ ్యక్షులు మరియు జనసేన క్రియాశీలక సభ్యుడు నవీన్ హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జనసైనికులు హైదరాబాద్‌కు వెళ్లి నవీన్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నవీన్ కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చి ఆర్థిక సాయం అందచేశారు. జనసేన పార్టీ మీకు అండగా వుంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్, విడపనకల్లు మండల అధ్యక్షులు తలారి గోపాల్, వజ్రకరూరు మండల అధ్యక్షులు అచ్చునాల కేశవ్, బెలుగుప్ప మండల అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్, కూడేరు మండల అధ్యక్షులు నగేష్, విడపనకల్లు మండల కార్యదర్శి టి.రమేష్ పాల్గొన్నారు.

## బావిలో ఈతకొడుతూ విద్యార్థి మృతి



మృతి చెందిన విద్యార్థి ఫైల్‌ఫోటో

**గోరంట్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

బిజెపి మండల కన్వీనర్ తోట ఈశ్వర్‌రెడ్డి కుమారుడు హరికృష్ణారెడ్డి కుప్పం జేమ్సన్ కళాశాలలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సెలవులు ఇవ్వడంతో బుధవారం తన మిత్రులతో కలిసి పట్టణ సమీపంలో గల బావిలో ఈత కొడుతూ ఊపిరి ఆడక మృతి చెందాడు. పట్టణంలో ఆంజనేయస్వామి కాలనీలో నివాసం వుంటున్న ఈశ్వర్‌రెడ్డి దంపతులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్ల విడుదల

కదిరి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్లను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి బుధవారం క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లేందుకు ప్రతి ప్రజా ప్రతినిధి, నాయకుడు కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది వరకే నియోజకవర్గంలోని ప్రతి సచివాలయం పరిధిలో, సచివాలయ కన్వీనర్లు, వాలెంటీర్లకు ఇద్దరు గృహ సారధులు ఏర్పాటు చేసుకున్నామని, వాలెంటీర్లు సమన్వయంతో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించి వారిచే వైఎస్ఆర్‌సిపి ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించే కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలన్నారు. ఈ మొత్తం కా ర్యక్రమం ఏప్రిల్ 7 నుంచి 20 వ తేది లోపు జేసిఎస్ ఇన్‌చార్జ్ పరి రక్షణలో స్థానిక ప్రజా ప్రతి నిధు ల సమన్వయంతో విజ య వం తంచేయాలన్నారు. కార్య క్రమం లో మున్సి పల్ ఛైర్‌పర్స న్ పరికి నజిము న్నీసా సాధికర్, ఎంపిపి అమర్‌నాథ్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ పిచ్చిలి గంగాదేవి శంకర్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే

# డిగ్రీ కళాశాలలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

కదిరి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఎస్‌టిఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డా.స్మిత ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. జగ్జీవన్‌రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ వేత్త, బీహార్‌లోని వెనుక బడ్డ వర్గాల నుంచి వచ్చాడన్నారు. తాను బాబూజీగా ప్రసిద్ధుడని, భారత పార్లమెంట్‌లో వివిధ మంత్రి పదవులు నిర్వహిం చడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించి 1953లో అంటరాని వారి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్ట్ క్లాసిల్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడన్నారు. గ్రామీణ కార్మిక ఉద్యమం ప్రారంభించారని సమావేశంలో ప్రిన్సిపాల్ వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వి.రాజ్‌మహ్మద్, కొయ్య శ్రీనివాసులు, డా.వి.శంకర్, రత్నగిరి, చంద్రశేఖర్, హరికృష్ణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**మాజీ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో..** కదిరి మున్సిపల్ పరిధిలోని మాదిగ ఉద్యోగ సమాఖ్య ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని, మాజీ కార్మిక శాఖ మంత్రి, రక్షణ శాఖ మంత్రిగా దేశానికి విశిష్ట సేవలు అందించిన దళితుల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మాదిగ ఉద్యోగుల సమాఖ్య కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రనాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసులు, ఉపాధ్యా యులు చిన్నప్పయ్య, నాగప్ప, యల్లమరాజు, రామకృష్ణ, పక్కీరప్ప, వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులు నాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

# సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించండి - ఎంపిపి జగన్‌మోహన్

గాండ్లపెంట, ఏప్రెల్ 5, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా ఎంపిపి తా తం జగన్‌మోహన్ పేర్కొన్నారు. జగనన్న మా భవిష్యత్తు అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కురుమామిడి, వేపరాళ్ళ, సోమయా జులపల్లి, మల్లమీదపల్లి గ్రామ సచివాలయంలోని వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహ సారధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి తాతం జగన్‌మోహన్ మాట్లాడుతూ జగనన్న మా భవిష్యత్తు అనే కార్యక్రమంపై ఈ నెల 7వ తేది నుండి 20వ తేది వరకు గ్రామల్లో పర్యటించాలన్నారు. కావున ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా సూచించారు. కావున గ్రామ వాలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. కావున జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేసేందుకు కృషి చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. అనంతరం సచివాలయ సిబ్బందికి బ్యాగు లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చంద్రశేఖ ర్‌రెడ్డి, జేసిపి మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ లు సుధా కర్, కళావాతి, ఆర్‌బికే మండల ఛైర్మెన్ శంకర్‌నాయుడు, బిసి డైరెక్టర్ నరసింహ గౌడ్, వైసిపి నాయకులు సిద్దారెడ్డి, హుస్సేన్ పీరా, ప్రతాప్ రెడ్డి, కృపారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


జగనన్న మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు

# శ్రీ యోగివేమన బ్రహ్మోత్సవాలు

నల్లచెరువు, ఏప్రెల్ 5, ప్రభాతవార్త:

వేమన చెప్పిందే వేదవాఖ్యం అని మహాయోగి వేమన స్వామివారి బ్రహ్మో త్సవాలు ఆలయ అర్చకులు ఘనంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి శ్రీ చెన్నకేశవ స్వామి గరుడోత్సవంలో మండల అలంకరణ దేవుని మర్వణ కరే సుబ్రహ్మణ్యం శెట్టి, పడచూరి రామనాథం, నగేష్‌ల ఆధ్వర్యంలో స్వామివారి మెరవణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా బుడ్డోళ్ళ చిన్నక్క, బుడ్డోళ్ళ వేమన్నల జ్ఞాపకార్థం మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ ఆధ్వర్యంలో కళావాహిని సంగీత కచేరి కార్యక్రమం మదనపల్లి వారిచే నిర్వహించారు. భక్తులు పలు రాష్ట్రాల నుండి గ్రామాల నుండి స్వామివారి ఉత్సవాలు చూసేందుకు తరలివస్తుంటారని, ఆలయ అర్చకులు తెలిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని స్వామివారి బ్రహ్మోత్సవాలలో కనువిందు చేసి సంతోషాలతో తిరుణాలలో పెద్దలు, పిల్లలు అన్ని తేడా లేకుండా కిటకిటలాడుతుంటారు. సర్కస్‌లు, ఎగ్జిబిషన్ వంటి పలు కాలక్షేప కార్యక్ర మాలు జరుగుతుంటాయి. స్వామివారి దర్శనానికి వచ్చు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు వారి వారి పేరిట జరిపిస్తూ ఉంటారని ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు తెలిపారు.


చెన్నకేశవస్వామి గరుడోత్సవం ఊరేగింపు


కళావాహిని కచేరి కార్యక్రమం

# ఘనంగా తెలుగుయువత అధ్యక్షుని జన్మధిన వేడుకలు

తనకల్లు, ఏప్రెల్ 5, ప్రభాతవార్త:

మండల తెలుగుయువత అధ్యక్షులు కావాడి ప్రవీణ్‌కుమార్ పుట్టిరోజు వేడుకలు బుధవారం తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మం డల కేంద్రంలోని సరోజమ్మ టైలరింగ్ కేంద్రం వద్ద తెలుగుయువత నాయకులు, టిడిపి నాయకులు కలిసి కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. అనంతరం టిడిఇ ప్రదాన కార్యదర్శి కుంచే నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుయువత అధ్యక్షులు కావాడి ప్రవీణ్‌కుమార్ పుట్టిరోజున ఈ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మండలంలో టిడిపి చాలా చురుకుగా, చలాకీగా ఉంటూ పార్టీని పటిష్ట పరచడంతో ప్రవీణ్ కుమార్ ముందు వరుసలో ఉంటాడని, ఆయన ఆయుఆరోగ్యాలతో నిండు నూరేళ్ళు ఉంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు బ్రెడ్లు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాధవరెడ్డి, వెంకట్రామిరెడ్డి, వార్డు మెంబర్ దామోదరం, దేగానిపల్లి శంకర్‌నాయుడు, టిడిపి రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ తాజుఖాన్, టిఎస్ఎస్ మండల అధ్యక్షులు హానీఫ్‌ఖాన్, తొట్లి సుభాష్‌రెడ్డి, సుంకర మురలి, పులి మహేష్, కడపల ప్రసాద్‌రెడ్డి, కోటూరు నారా యణస్వామి, రమణ, ఓబులేసు, చిన్న రమణ, నాయుడు, పక్కీర్‌షా, కావాడి సాంభా, రమణ తదితరులు పాల్గొన్నారు.


రోగులకు బ్రెడ్లు, పండ్లు పంచుతున్న ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

తనకల్లు, ఏప్రెల్ 5, ప్రభాతవార్త:

భారతదేశ మాజీ ఉపప్రదాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రామ్ 116 జయం తిని బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపుపారేసు, తనకల్లు సర్పంచ్ సరస్వతి భర్త రామకృష్ణల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మండలంలో ప్రభుత్వ కార్యాలయంలో కూడా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ మాజీ ఉపప్రధాన మంత్రి స్వర్గీయ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చిన భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో చురుకైన పాత్ర పోషించినటువంటి పూజ్య బాబు జగ్జీవన్‌రామ్ సేవలను గుర్తుచేసుకుంటూ ఆయన చూపిన బాటలో మనమందరం పనిచేయాలని ఆయనను ఆదర్శంగా తీసుకోవాల న్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేసిన ఏకైక నాయకుడు బాబు జగ్జీవన్‌రామ్ అని అన్నారు.


బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

ముదిగుబ్బ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు బస్టాండ్ కూడలిలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మనోహర్, కృష్ణమూర్తి, రంగనాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిషార్‌అహమ్మద్, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.


చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

# వేరుశనగ యంత్రంలో పడి మహిళ మృతి

ముదిగుబ్బ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మండలంలోని అడవిబ్రాహ్మణ పల్లితాండాలో కూలిపనికి వెళ్లిన మహిళ మృతి చెందింది. వివరాలు ఇలా వున్నాయి. వేరుశనగ కాయలు వేరుచేసే యంత్రం వద్ద కూలిపనికి వెళ్లిన తులసిబాయి (45) యంత్రంపై నుండి వేరుశనగ కట్టె వేస్తుండగా ప్రమాదవశాత్తు యంత్రంలో పడడంతో తోటి కూలీలు కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విషయ ం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హేమంత్‌కుమార్ తెలిపారు.


మృతి చెందిన తులసి బాయి

# సాయిట్రస్టు ఆధ్వర్యంలో ఐదుగురు ఆత్మ బంధువులకు అంతిమ సంస్కారాలు

అనంతపురం,
ఏప్రిల్ 5 ప్రభాతవార్త బ్యూరో

సాయిట్రస్టు ఆధ్వర యంలో వివిధ సందర్బాలలో మృతి చెందిన ఐదుగురు ఆత్మ బంధు వులకు అన్ని తామై అంతిమ సంస్కారాలు నిర్వహించి మానవ త్వం చాటుకుంది సాయిట్రస్టు వివరాల్లోకి వెళితే.. ప్రభుత్వ ఆసుపత్రిలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు, లక్ష్మయ్య (50), ఎర్రిస్వామి (70), బెలు గుప్ప మండలం, అనంతపురం జిల్లా మృతి చెందగా అంతిమ సంస్కారాలకు ఎవ్వరు ముందుకు రాకపో వడంతో సాయి ట్రస్టు సభ్యులు ఆ ఐదు మృత దేహాలకు గుత్తి రోడ్డు వద్దగల హరిశ్చంద్ర ఘాట్‌లో అంతిమ సంస్కారాలను సాయిట్రస్టు అధ్యక్షులు విజయ సాయి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ అంతిమ సంస్కా రాలు నిర్వహించడానికి సాయి ట్రస్టు అధ్యక్షులు విజయసాయి కుమార్ మాతృమూర్తి రుక్మిణి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమ ంలో సాయి సంస్థ సభ్యులు నారాయణనాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.


అంతిమ సంస్కారాలకు తీసుకెళ్తున్న సాయిట్రస్టు సభ్యులు

# గృహసారథులు కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలి

## - రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

గృహసారథులు కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొ న్నారు. బుధవారం మండలంలోని బొప్పేపల్లి, తిమ్మంపల్లి, చింతకాయ మంద, గొడ్డుమర్రి, కల్లూరు సచివాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతి నిధులు, జెఎసి మండల ఇన్‌చార్జ్‌లు, సచివాలయం కన్వీనర్లు గృహసారథులు, వాలంటీర్లు సమన్వయంతో ఇంటింటికి వెళ్లి ప్రభు త్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించి వారికి టోల్ ఫ్రీ నెంబర్‌కు మిస్ట్‌కాల్ ఇచ్చే విధంగా చూడాలన్నారు. ఒక్కొక్క గృహసారథి సచివాలయం కన్వీనర్ రోజుకు 5 నుండి 10 గృహాలకు వెళ్లి కార్యక్రమాలు చేయాలన్నారు. అలాగే కల్లూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి భోగా తి ప్రతాప్‌రెడ్డి, దేవన రామాంజులరెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బాలవెంకటరెడ్డి, నాగలింగేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి


సమావేశమైన ఆలూరు సాంబశివారెడ్డి

# కన్నులపండువగా శ్రీసీతారాముల కళ్యాణం

## - పట్టువస్త్రాలు సమర్పించిన కూరగాయల హరికృష్ణ దంపతులు

యల్లనూరు,
ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీదిలో వెలసిన రామాలయంలో శ్రీసీతారాముల కొత్త ఉత్సవ విగ్రహాలకు కూరగాయల హరికృష్ణ, కోటవీధి ప్రజల ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కళ్యాణాన్ని బుధవారం కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూరగాయల హరికృష్ణ ఆయన సతీమణి లతలు స్వామి వారికి పట్టువస్త్రాలను ఇంటి వద్ద నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. అనంతరం వేద పండితులు కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రామాలయానికి అచ్చుత రంగప్ప కుమా రుడు హార తిపళ్లెం, సెటారును అం దచేశారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా ఎస్ఐ రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐకి ఘనంగా స్వాగ తం పలికారు. అనంతరం ఎస్ఐ పూజల్లో పాల్గొన్నారు. అలాగే ఉత్సవ విగ్ర హాలను వివిధ పూలమాలలతో అలంకరించి హనుమద్‌వాహనంపై మెయిన్‌రోడ్డు, కోటవీధిలో మేళతాళాల నడుమ ఊరేగింపు నిర్వహించారు.


స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న దృశ్యం


శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం


హాజరైన భక్తులు

# శ్రీబుగ్గరామలింగేశ్వరున్ని దర్శించుకున్న సూర్యభగవానుడు

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం అరుదైన దృశ్యం చోటు చేసుకుంది. సాయంత్రం ప్రదోష సమయంలో శ్రీబుగ్గరామలింగేశ్వరస్వా మిపై సూర్యభగవానుడు తన కిరణాలు ప్రసరింపచేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ అరుదైన దర్శనం బుధవారం చోటు చేసుకోవడంతో ఆలయానికి వచ్చిన భక్తులకు కన్నుల విందు చేసింది. విషయం తెలుసుకున్న భక్తులు అధిక సంఖ్యలో ఈ దృశ్యాన్ని చూసేందుకు ఆలయానికి చేరుకున్నారు.


శివునిపై సూర్యకిరణాలు పడిన దృశ్యం

# నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

## - టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ

యల్లనూరు,
ఏప్రిల్ 5 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దామని టిడిపి శింగనమల నియోజక వర్గం ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవా రం మండల కేంద్రంలోని పెద్దమ్మగుడి వద్ద పాదయాత్ర పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలతో మాట్లా డుతూ యువగళం పాదయాత్ర గురువారం మధ్యాహ్నం 3 గంటలకు శింగనమల మండలం లోని కోటంక గ్రామానికి చేరుకుంటుందని కావునా మండల వ్యాప్తంగా వున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు, మహిళలు పెద్దఎత్తున తరలి వచ్చి పాదయాత్రను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొడ్లో రామాం జినేయులు, శ్రీనివాసులరెడ్డి, బైరవ, వేణు గోపాల్‌నాయుడు, రాము, నారాయణస్వామి, కేశవ, శివ, రామకృష్ణ, కిట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.


యువగళం పాదయాత్ర పోస్టర్ విడుదల చేస్తున్న బండారు శ్రావణిశ్రీ

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

యాడికి,
ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం సమీపంలో బుధవారం అనంతపురం డివిజనల్ ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పెద్దపుల్లయ్య ఆధ్వర్యంలో భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. బాబు జగ్జీవన్‌రామ్ బడుగు, బలహీనవర్గాలకు, భారత దేశం ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కొరకు ఆంగ్లేయులతో పోరాడిన విధానము, జైలు జీవితం, బాల్యం, విద్యాభ్యాసం, అనంతరం రాజకీయ జీవితం గురించి, ఆయన చేపట్టిన వివిధ మంత్రిత్వ శాఖల గురించి పెద్దపుల్లయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో యాడికి ఎంఆర్‌పిఎస్ నాయకులు నరసింహులు, సూర్యుడు, టైలర్ పుల్లయ్య, వేములపాడు ఆటో ప్రసాద్, బాలు, అంజి, నాగరాజు, నారాయణస్వామి, మనోహర్, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.


బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# రోగులకు పండ్లు పంపిణీ



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు జెబిఎన్ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో బుధవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెబిఎన్ సురేష్, విజయ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన విధానం ఎనలేనిదన్నారు. అదేవిధంగా సాంఘిక సంస్కరణల కోసం, రాజకీయ ప్రాతినిథ్యం వహించిన గొప్ప మేధావి, దేశంలోని షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల హక్కుల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషంగా వుందని వారు పేర్కొన్నారు.

# గజవాహనంపై విహరించిన శ్రీరంగనాథుడు

తాడిపత్రిరూరల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరులో వెలసిన శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో సా ్వమివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా వివిధ పుష్పాలతో అలంకరించి రాత్రి గజవాహనంపై ఆలూరు గ్రామవీధుల్లో మేళతాళాల మధ్య అంగరంగవైభవంగా ఊరేగింపు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీచైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం

అనంతపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త బ్యూరో

కపోవనంలో మెలసిన శ్రీవేదగాయత్రి దేవాలయములో శ్రీ సీతారాముల వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్టలో కళ్యాణం జరుగు రాజునే శ్రీ వేదగాయత్రి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించడం విశేషం. దేవస్థాన ఆస్థాన పురోహితులు శ్రీ ఫణీంద్ర శర్మ వారి ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ.యం.వి.యన్ ప్రసాద్ , సెక్రెటరీ డి.సత్యమూర్తి , కోశాధికారి ఎంవి.సాయినాథ్, కార్యక్రమ కన్వీనర్స్ శ్రీకరణం శ్రీధర్, శ్రీ తంగిరాలు నాగరాజు, మేనేజర్ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవంలోని దృశ్యాలు

# మిషన్ వాత్సల్య పథకానికి దరఖాస్తు చేసుకోండి

పుట్లూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మిషన్ వాత్సల్య పథకానికి దరఖాస్తుల చేసుకోవాలని సూపర్‌వైజర్ రాజామణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంద్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ విధి వంచితులకు ప్రభుత్వం అండగా వుంటుందన్నారు. ఈ మేరకు ఆదరణ లేక అభాగ్యులుగా మిగిలిన పిల్లలకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఈ నేపథ్యంలో మిషన్ వాత్సల్య పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పాన్సర్ షిప్ అందిస్తున్నాయన్నారు. నిరాధారణ, పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని చేపట్టారన్నారు. జిల్లాలోని అనాథలు, అభాగ్యులు, తల్లిదండ్రులను కోల్పోయిన వారు. తల్లిదండ్రులు దూరమైన వారు, తండ్రి లేక తల్లిని కోల్పోయిన వారు, విడాకులు పొందిన తల్లిదండ్రులు వున్నవారు. కుటుంబం వదిలేసిన, తల్లిదండ్రులు ప్రాణాంతక వ్యాధినబారినపడిన, పేదరికంతో ఇంటి పెద్ద కోల్పోయిన, బాలల న్యాయ ఆధారణ, సంరక్షణ చట్టం 2015 ప్రకారం ఇళ్లలేని పిల్లలకు ప్రకృతి వైపరీత్యానికి గురైన బాలకార్మికులు, తదితరులకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా వారి అభివృద్ధికి ఒక్కొక్కరికి నెలకు 4 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 15లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక అంగన్‌వాడి సెంటర్లలో సంప్రదించాలని సూపర్‌వైజర్ తెలిపారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు

కదిరి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

కదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య ఉద్యమ నేత సంస్కరణ వాది, బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

